

అన్నదానం గొప్పది


అన్నం వడ్డిస్తున్న ప్రసాద్‌బాబు

రాయచోటి: అన్నదానం గొప్పదని టిటిడి మాజీ పాలకవర్గ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. గురువారం పట్టణంలోని కొత్తపేటలో శివాలయాలయంలో శ్రావణ మాసం ప్రారంభం సందర్భంగా ఏనుగుల విశ్వనాథ్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పవిత్రమైన శ్రావణ మాసంలో రోజూ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. ఆలయ కమిటీ సభ్యులు వీరయ్య ప్రసాద్ బాబుకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన్ను ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో సుగవాసి శ్రీనివాసులు, లాయర్ సతీష్ రెడ్డి, మేస్త్రి రమణ, ఎలక్ట్రీషియన్ శ్రీను వాసులు, పెయింటర్ రమణ, మస్తాన్ రామాంజనేయులు, రఘురామరాజు, జయరామరాజు, నాగరాజు, ఆనంద్‌రెడ్డి, కావలి ప్రసాద్, సురేంద్ర, రవికుమార్, టిఎన్ఎస్ఎఫ్ శివ,రామచంద్ర, చెన్నకృష్ణ నాయుడు, సహదేవ, రవి, రమణ, మధు, లక్ష్మయ్య, అనిల్, జడిశెట్టి రవి, అఫ్రోజ్, నాగేంద్ర, నాగార్జున, రమణ, భక్తులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలను గణనీయంగా పెంచాలి

- ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో కలెక్టర్ గిరీష


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలను గణనీయంగా పెంచాలని కలెక్టర్ గిరీష తెలిపారు. గురువారం మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో స్థానిక ఎమ్మెల్యే నవాజ్ భాషతో కలిసి జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న వైద్యులు, సిబ్బంది వివరాలు, రోజువారి ఓపి సంఖ్య, అందిస్తున్న జనరల్ సేవలు, ఆరోగ్యశ్రీ సేవలు, మందుల స్టాక్, ఆస్పత్రి మౌలిక వసతులు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఇతర సౌకర్యాలతోపాటు అత్యవసర మందులు, అవసరమైన వైద్య పరికరాల కొనుగోళ్ళ తదితర అంశాలపై ఆస్పత్రి సూపరింటెండెంట్, ఆయా విభాగాల వైద్యులు, సిబ్బందితో సుధీర్ఘంగా చర్చించారు. గత హెచ్‌డిఎస్ సమావేశంలో చర్చించిన అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యుడు దేవుడితో సమానమని, ఆస్పత్రికి వచ్చే రోగులకు అరుణ ఆప్యాయతతో అవసరమైన చికిత్సను అందించేందుకు వైద్యులు కృషి చేయాలన్నారు. వైద్యరంగంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని, ఆరోగ్యశ్రీ సేవలను పెంచాలని, వైద్య సేవలపై చీఫ్ సెక్రటరీ, వైద్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు జిల్లా ఆస్పత్రిలలో ఆరోగ్యశ్రీ కింద ఇంకా మెరుగైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకోవాలని, ఒక నెల ముందు సాధారణ బదిలీలలో చాలామంది డాక్టర్లు ఇక్కడ నుంచి బదిలీ కావడం జరిగిందని, దానివల్ల ముఖ్యంగా గైనకాలజీ, అనస్థీసియా, ఇంకా ఇతర సేవలలో కొంత ఇబ్బంది ఏర్పడిందని పేర్కొన్నారు. జిల్లాలో పనిచేస్తున్న అనస్థీసియా గైనకాలజీ వైద్యులను మదనపల్లి ఆస్పత్రిలో డిప్యూటేషన్ పద్ధతిన విధులు నిర్వహించేలా ఒకటి రెండు రోజులలో ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న ఇతర వైద్యుల పోస్టులను భర్తీకి కృషి చేస్తామని, ప్రసవాలకు ఇబ్బంది పడకుండా ఉండేందుకు యుద్ధ ప్రాతిపదికన గైనకాలజీ డాక్టర్‌ను డిప్యుటేషన్‌పై నియమిస్తామన్నారు. గైనకాలజీ విభాగంలో అదనంగా 15 బెడ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ వైద్య ఆరోగ్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ ఆశయాల సాధనకు వైద్యులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రికి ఎక్కువగా నిరుపేదలు వస్తుంటారని తెలిపారు. వైద్యసిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. వైద్యానికి వచ్చే రోగులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స అందించాలన్నారు. ప్రభుత్వాస్పత్రిలో నమ్మకం కలిగేలా వైద్యసేవలు అందించాలన్నారు. సమావేశంలో ఆర్‌డిఒ మురళి, చిత్తూరు, అన్నమయ్య జిల్లా డిసిహెచ్‌ఎస్‌లు డాక్టర్ బికె.నాయక్, డాక్టర్ డేవిడ్ సుకుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలి, ఆర్‌ఎంఒ డాక్టర్ ప్రసాద్ రాజు, డిఎల్‌డిఒ లక్ష్మీపతి, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తహశీల్దార్ మహబూబ్ చాంద్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బుట్టలల్లినా బువ్వ కరువాయె..!

ప్లాస్టిక్ వస్తువుల రాకతో తగ్గిన గిరాకీ

ప్రభుత్వ ఆదరణ కరువు

రెక్కాడితే కానీ డొక్కాడని వైనం


బుట్ట అల్లుతున్న వృద్ధుడు

ప్రజాశక్తి - రాయచోటి

నేతలు, ప్రభుత్వాలు మారినా తమ బతుకులు మాత్రం మారలేదని అన్నమయ్య జిల్లా మేదరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుట్టలల్లినా బువ్వకు నోచుకోవడం లేదని వాపోతున్నారు. గతంలో నిచ్చెనలు, వెదురు, కొయ్యలు, గంపలు, విసనకర్ర, తడికలకు గిరాకీ ఎక్కువగా ఉండేది. రాను రాను ప్లాస్టిక్ వస్తువులు రావడంతో వీటిని కొనుగోలు చేసేవారు సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టింది. గతంలో ఎండాకాలం వచ్చిందంటే విసనకర్రలకు అధిక డిమాండ్ ఉండేది. నేడు ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు రావడంతో విసనకర్రలు కొనే వారి సంఖ్య కనుమరుగైంది. పండగరోజొచ్చిందంటే అందరూ గంపలు, చాటలు కొనేవారు. గంపల్లో అన్నం వార్చేవారు, నేడు అంతా ఎలక్ట్రికల్ కుక్కర్ల్ వంట వండడం వల్ల ఈ గంపలకు గిరాకీ లేకుండా పోయింది. ఎండాకాలం వచ్చిందంటే ఇంటి ఆరు బయట ఎండబెడదను తట్టుకునేలా వెదురు దబ్బలతో అలిన తడికలను ఉపయోగించి ఉపసమనం పొందేవారు. పేదలు తమ ఇళ్లకు తడికలు కొని మరుగుదొడ్లకు అమర్చుకునేవారు. ప్రస్తుతం వాటినీ కొనేవారు లేక వ్యాపారాలు సన్నగిల్లుతున్నాయి. ఇక నిచ్చెనల విషయానికొస్తే ఏ పని చేయాలన్నా పైనున్న వాటిని అందుకోవాలన్నా నిచ్చెన ఉపయోగించేవారు. నేడు ఎలక్ట్రానిక్ నిచ్చెనలు అల్యూమినియం ఎత్తైన స్టూల్స్ రావడంతో కొనేవారు కూడా కరువయ్యారు. పెళ్లిళ్లు, శుభకార్యాలకు పందిళ్లు వేయాలన్నా కూడా కొయ్యలు ఎంత అవసరం. అలాంటి కొయ్యలు లేకుండానే నేడు రెడీమేడ్ షామియానాలు వచ్చేశాయి. రాయచోటి ప్రాంతంలో మేదర్లు గంపలు, చాటలు, పందిరి కొయ్యలు, పోట్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. కానీ బుట్టలు కొనుగోలు చేసేవారు వస్తే కానీ జీవనం గడవదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు పొదలకూరు, ప్రకాశం, ఒంగోలు తదితర ప్రాంతాల నుంచి రైతులు సరుడు తోటలో ఉన్నటువంటి కొయ్యలను కొనుగోలు చేసి అక్కడ నుండి ఇక్కడికి తీసుకువచ్చి వాటి విక్రయించి జీవనం సాగిస్తున్నామన్నారు. తమ వద్ద 10, 11, 12, 15, 20 అడుగుల పోటుకొయ్యలు నిచ్చెన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. కోళ్ల గంపలు, చిన్న గంపలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. చేటలు కూడా నాణ్యమైనవిగా తయారుచేసి అందుబాటులో ఉంచామన్నారు. ఏది ఏమైనప్పటికీ బుట్టలల్లే సమయంలో ఎదురు తిరిగి పలుమార్లు చేతులు కాళ్లు గాయాలు అవుతుంటాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి బ్యాంకుల ద్వారా తమకు ఎలాంటి ఆర్థిక సాయం అందడం లేదని వాపోతున్నారు. కానీ ప్రభుత్వం చేతి వృత్తుల వారికి ఆర్థిక సాయం అందిస్తున్నమంటూ ప్రకటనలు చేస్తున్నారని తప్ప, తమకు అందుబాటులోకి రావడం లేదని వాపుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఆర్థిక సాయం చేయాలని మేదర్లు కోరుతున్నారు.


బుట్టలు విక్రయిస్తున్న వృద్ధుడు

ప్రభుత్వం ఆదుకోవాలి



మేదర వృత్తి చేసే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి. ప్లాస్టిక్ వస్తువులు ఎక్కువగా ఉండడం వల్ల వెదురు వస్తువులకు గిరాకీ తగ్గింది. మేదర పనిచేసే కూలీలందరికీ లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు అందజేయాలి. వెదురు కోయిల పెట్టుకుంటే స్థలం కూడా రాయచోటి జిల్లా కేంద్రం కావడంతో బాడుగలు ఎక్కువ అయ్యాయి. వ్యాపారాలు కూడా సరిగ్గా జరగడం లేదు. దీంతో జీవనం సాగించాలంటే ఇబ్బందిగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మేధారల పనిచేసే కూలీలందరిని ఆదుకోవాలి.

- కృష్ణ, వ్యాపారస్తుడు, రాయచోటి.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మున్సిపాల్టీలలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పాదయాత్ర లో ఇచ్చిన హామీ ప్రకారం పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లాప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు పేర్కొన్నారు. గురువారం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపాలటీలో పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్స్‌ను రెగ్యులర్ చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు మున్సిపల్ కార్యాలయం నుంచి వైఎస్‌ఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పర్మినెంట్ చేస్తానని కార్మికులతో ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చినతర్వాత ఆప్కాస్‌లో చేర్చి చేతులు దులుపుకొందని చెప్పారు. క్లాప్ డ్రైవర్లకు కనీసవేతనం రూ.18500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీం తీర్పు ప్రకారం పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, కనీసంంగా రూ.26 వేలు ఇవ్వాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ నాయకులు అగ్గిరామయ్య, రాంబాబు మాట్లాడుతూ మూడు ఖాతాల్లో ఉన్న ఫీఎఫ్ ఖాతాలను ఒక ఖాతాగా మార్చాలని కొబ్బరినూనె, చెప్పులు, మాస్కులు, గ్లౌజులు ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం పాటు రిటైర్డ్ మెంట్ భెనిఫిట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశ్వారు. చనిపోయిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో వై.వి. రమణ, చెన్నయ్య, తిరుపాల్, లక్ష్మీదేవి, రవి, మధు, శిద్దమల్లు, జి.వి. రమణ, తిరుపతమ్మ, మంగమ్మ, మాధవి, రమేష్, కార్మికులు పాల్గొన్నారు.


మానవహారంగా ఏర్పడి నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు



మొక్కలు నాటుతున్న ఆర్‌డిఒ రంగస్వామి

మహనీయుల త్యాగఫలితమే నేటి భారతావని : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - రాయచోటి

ఎందరో మహనీయుల త్యాగఫలమే నేటి భారతావని అని రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి అన్నారు. శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో గురువారం ఆజాదికా అమృత్ మహోత్సవ్ ఉత్సవాలలో భాగంగా ఎస్‌ఎస్‌ఐటిఎస్, యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో నామట్టి – నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాయచోటి ఆర్‌డిఒ హాజరై ప్రసంగించారు. జన్మనిచ్చిన నేలతల్లిని, స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన నా మట్టి నా దేశం కార్యక్రమం ఎంతో మహోన్నతమైందని చెప్పారు. ఈ సందర్భంగా భరతమాత చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎందరో మహనీయుల త్యాగం ఫలితంగా స్వతంత్ర భారతావని ఏర్పడిందని, ఆ త్యాగమూర్తులను గ్రామస్థాయి నుంచి స్మరించుకొని వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నేల తల్లికి నమస్కారం– వీరులకు వందనం అనే జాతీయ భావనతో విద్యార్థిని విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకొని ,స్వేచ్ఛ స్వతంత్రాలను అందించిన సమరయోధులను గుర్తు చేసుకుని, వారి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలను నాటి విద్యార్థిని విద్యార్థుల చేత పంచప్రాన్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి నాగభూషణ్, రాయచోటి మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్, డిస్టిక్ ఇండస్ట్రియల్ ఆఫీసర్, జనరల్ మేనేజర్ నాగరాజు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

19న గ్రామ పంచాయతీ వార్డు ఎన్నికలు

రాయచోటి టౌన్: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని రెండు సర్పంచ్ స్థానాలకు, 48 వార్డు మెంబర్ స్థానాలకు ఏర్పడిన ఖాళీలకు ఈ నెల 19న ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ గిరీష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వార్డు మెంబర్ స్థానాలకు నామినేషన్ ప్రక్రియ 14వ తేదీన ముగియడంతో రెండు సర్పంచ్ స్థానాలకు, 44 వార్డు మెంబర్స్ స్థానాలకు కేవలం ఒక్కొక్కరే నామినేషన్లు వేయడంతో వారు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. నందలూరు మండలంలోని పాటూరు గ్రామ పంచాయతీ 10వ వార్డుకు ఏలాంటి నామినేషన్ రాలేదని, రాయచోటి మండలంలోని శిబయ్యాల గ్రామం పంచాయతీ 12వ వార్డు, గొర్లముదివేడు గ్రామ పంచాయతీ 3వ వార్డు, లక్కిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ 2వ వార్డుకు ఈ నెల 19న ఎన్నికలు జరుగుతాయన్నారు. ఇందుకోసం మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొత్తం 853 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసామని ముగ్గురు రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, సహాయక పోలింగ్ అధికారులు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారని వీరికి శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణ నిమిత్తం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ జరిగే ప్రాంతాలలో రెండు రోజులు సెలవు ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు.

గడువులోగా భవనాలు పూర్తి చేయాలి

రాయచోటి : జిల్లాలో జరుగుతున్న రీసర్వే, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు లక్ష్యాల మేరకు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి ఏపీ సెక్రటేరియట్ నుండి వర్చువల్ విధానంలో రెవెన్యూ అంశాలైన రీ సర్వే, 4జి టవర్స్, జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ, జగన న్నకు చెబుదాం, వ్యవసాయ శాఖ, మిల్లెట్ ప్రోత్సాహకం, జగనన్న పాల వెల్లువ, పశు సంవర్ధక శాఖ, పంచాయితీరాజ్, రూరల్ డెవలప్మెంట్ కింద ప్రాధాన్యతా భవనాల పురోగతి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జెసిలతో విసి ద్వారా సమీక్ష నిర్వహించారు. రీ సర్వే రెండవ విడతలో భూముల రీ సర్వే పూర్తయిన వాటిలో రాళ్ళు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, క్లరికల్ కరెక్షన్స్ మాడ్యూల్ లో పెండెన్సీ లేకుండా చూడాలని చర్యలు తీసుకోవాలని సూచించారు. రీ సర్వే గ్రామాల్లో నిర్దేశించబడిన లక్ష్యాలను క్షేత్ర స్థాయి గ్రౌండ్ ట్రూతింగ్, విలేజ్ సర్వేయర్ లాగిన్, తహసీల్దార్ లాగిన్, ఫైనల్ ఆర్ఓఆర్, రాళ్ళు నాటే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేలా ప్రణాళికా బద్ధంగా అధికారులు పని చేయాలని సూచించారు. ఈ సంవత్సరంను అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో మిల్లెట్స్ రాగులు, జొన్న కొర్ర తదితరాలను పండించేలా రైతులకు అవగాహన కల్పించాలని, ప్రజలు దైనందిన జీవితంలో మిల్లెట్స్ ఒక భాగంగా చేసుకుంటే ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. వివిధ స్థాయిల్లో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్దేశిత గడువులోపు పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చి వాటిని సంబంధిత శాఖల అధికారులకు అప్పగించేలా ఉండాలని తెలిపారు. స్పందన అర్జీలను, జగనన్నకు చెబుదాం రెవెన్యూ గ్రీవెన్స్ అర్జీలను సకాలంలో బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా నాణ్యతగా, అర్జీదారుని సంతృప్తి మేరకు పరిష్కరించేలా చర్యలు ఉండాలని అన్నారు. అర్జీదారులతో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సూచించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ఆర్థికేతర వినతులను వెంటనే పరిష్కారం చూపాలన్నారు. సమీక్షలో కలెక్టర్ గిరీష, జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్‌ఒ సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి జయరాజ్, డిపిఒ ధనలక్ష్మి, జిల్లా అగ్రికల్చర్ అధికారి చంద్రనాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇప్రసన్నకుమార్ పాల్గొన్నారు.


శ్రీ లక్ష్మీ వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న విసికె పార్టీ నాయకులు

బహుజన యుద్ధవీరుడు తిరుమావళవన్

ప్రజాశక్తి-పీలేరు

ద్రవిడ గడ్డపై బహుజన రాజ్య స్థాపన కోసం వీరోచితంగా పోరాడుతున్న బహుజన యుద్ధ వీరుడు తలైవా తోల్ తిరుమావళవన్ అని విసికె పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు తెలిపారు. విడుదలై చిరుతైగల్ కచ్చి (విసికె) పార్టీ జాతీయ అధ్యక్షుడు, చిదంబరం పార్లమెంట్ సభ్యుడైన తలైవా డాక్టర్ తోల్ తిరుమావళవన్ 61వ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణ శివారులోని సదుం రోడ్డులో ఉన్న శ్రీలక్ష్మి వృద్ధాశ్రమంలో బాస్, విసికె పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విసికె పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలల వారసుడు కాన్సీరామ్ తరువాత అదే స్థాయిలో బహుజన రాజ్యాధికార ఉద్యమాన్ని ఉరకలేయిస్తూన్న ఏకైక నాయకుడు డాక్టర్ తోల్ తిరుమావళవన్ అని అన్నారు. ఫోరెన్సిక్ డిపార్ట్మెంట్ సైంటిస్టుగా పని చేసిన ఆయన కులం, మతం పేరుతో జరిగే దారుణాలు చూసి చలించి, తన ఉద్యోగానికి రాజీనామా చేసి, అవివాహితుడుగా బహుజన రాజ్యాధికార సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడని అన్నారు. అతను ఏర్పాటు చేసిన విసికె పార్టీ నుంచి తమిళనాడులో ఇద్దరు పార్లమెంట్ సభ్యులు, నలుగురు శాసనసభ్యులు, 141 స్థానిక ప్రజా ప్రతినిధులు ఎన్నికయ్యారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలతో పాటు దక్షిణ భారతదేశంలోనూ విసికె పార్టీ నిర్మాణం విస్తృతంగా జరుగుతోందని తెలిపారు. బహుజన రాజ్యాధికారం కోసం పనిచేయాలని కోరుకునే వారికి ఈ పార్టీ ఒక చక్కటి వేదికని, తిరుమావళవన్ నాయకత్వంలో బహుజన రాజ్యాధికార సాధన కోసం యుద్ధం చేయడానికి బహుజనులంతా సిద్ధం కావాలని పాలకుంట శ్రీనివాసులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ముల్లంగి కృష్ణయ్య, యర్రబల్లి మల్లికార్జున, వంగిమళ్ల గురునాథ, వేణు, హరి, లక్ష్మి వృద్ధాశ్రమం నిర్వహరాలు తుమ్మల విజయ్ కుమారి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

సచివాలయాలు అభివృద్ధికి సోపానాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మానస పుత్రికని ఎమ్మెల్యే నవాజ్‌బాషా కితాబునిచ్చారు. గురువారం పట్టణంలోని టౌన్ హాల్‌లో జెసిఎస్ అర్బన్, రూరల్, నిమ్మనపల్లి మండల ఇన్‌ఛార్జులు అనంత మునిశేఖర్, షేక్ బావాజీ, కె.నాగరాజ, రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయ కన్వీనర్లకు బీమా నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి అద్భుతమైన పాలన అందిస్తున్నారని, ఆయన అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని కొనియాడారు. వైసిపి పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం, జగనన్న సురక్ష కార్యక్రమాల ద్వారా తాను ప్రత్యక్షంగా చూశానన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి ఏడాదికి రూ.లక్ష నుండి 5 లక్షల వరకు లబ్ధి చేకూరుతుందన్నారు. అనంతరం జెసిఎస్ అర్బన్ ఇన్‌ఛార్జి అనంత మునిశేఖర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను రూపొందించి 1.30 లక్షల శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగులను నియమించిన ఘనత ముఖ్యమంత్రిదేనన్నారు. ఈ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం, సకాలంలో సంక్షేమ పథకాలు అమలు జరుగుతోందన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వేలాది మందికి ఉచితంగా ప్రభుత్వ సేవలను అందించామని గుర్తుచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మనూజారెడ్డి, వైస్ చైర్మన్ నూర్ అజాం, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, వైస్ చైర్మన్ వెంకటరమణ, ఆర్‌బికె చైర్మన్ కత్తిరాజ కిశోర్ చంద్రదేవ్, సీనియర్ నాయకులు బండి మనోహర్, కౌన్సిలర్లు బి.ఎ.ఖాజా పాల్గొన్నారు.

గ్రామ స్థాయికి నగదు రహిత చెల్లింపులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నగదు రహిత చెల్లింపు చెన్నముక్కపల్లి గ్రామ పంచాయతీలో జరిగిందని సర్పంచ్ మమత అన్నారు. గురువారం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నగదు రహిత చెల్లింపులు గ్రామ స్థాయికి తీసుకురావడం జరిగిందని నగదు రహిత చెల్లింపుల వల్ల పారదర్శకత పెరిగి ప్రజలకు మరింత సౌకర్యవంతం అవుతుందని దీని వల్ల అవినీతి, లంచాలకు తావు లేకుండా మరింత సులవతరం అవుతుందని పేర్కొన్నారు. ఎప్పటి చెల్లింపులు అప్పుడే గ్రామ పంచాయితీ ఖాతాలో జమ అవుతాయన్నారు. ఈ చెల్లింపు రాష్ట్ర ఏపిఐఐసి డైరెక్టర్ ఆర్.శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారాని తెలిపారు. రాష్ట్రంలోనే మొదటి నగదు రహిత చెల్లింపు జరిగిన చెన్నముక్కపల్లి గ్రామపంచాయతీ కావడం గర్వంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మేనేజర్ అశోక్ రెడ్డి, అకౌంటెంట్ రామాంజనేయులు, గ్రామ సెక్రటరీలు రామరాజు, రామచంద్ర, పవన్ సిబ్బంది వెంకటరామయ్య, దేవరాయలు, వెంకటరమణ, ఆంజనేయులు, చిన్నయ్య, మురళీకృష్ణ పాల్గొన్నారు.



పేటిఎంను ఆవిష్కరిస్తున్న బ్యాంకు అధికారులు, సర్పంచ్ మమత


బాధ్యతతో పనిచేయకపోతే చర్యలు తప్పవు

- అభివృద్ధి పనుల సమీక్షలో కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-మదనపల్లి అర్బన్

అధికారులు బాధ్యతతో పనిచేయపోతే చర్యలు తప్పవని కలెక్టర్ గిరీష హెచ్చరించారు. గురువారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషాతో కలిసి నియోజకవర్గ స్థాయి అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్, నాడు-నేడు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ అంశాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గ అభివృద్ధికి సమన్వయంతో బాధ్యతగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 22న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మదనపల్లి నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నేడు ప్రాథమిక సమావేశం నిర్వహిస్తున్నాం. నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పెండింగ్ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వాటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు అధికారులు అవసరమైన సమాచారంతో సమావేశానికి హాజరు కావాలన్నారు. ప్రభుత్వం ఆశించిన స్థాయిలో అందరం కలిసికట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని తెలిపారు. అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనుల్లో ఎక్కడా నాణ్యతా లోపం రాకూడదని అధికారులకు స్పష్టంగా సూచించారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ నియోజకవర్గంపై ప్రత్యేక అభిమానంతో ముఖ్యమంత్రి రూ.వేల కోట్లతో సంక్షేమ అభివృద్ధి పనులు మంజూరు చేశారని తెలిపారు. ఆ పనులన్నీ నాణ్యతగా పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. సమావేశంలో ఆర్‌డిఒ మురళి, హౌసింగ్, ఎడ్యుకేషన్, రెవెన్యూ, పిఆర్, ఆర్డబ్ల్యూఎస్ జిల్లా స్థాయి అధికారులు, ఆయా శాఖల ఇంజినీరింగ్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష


నిరసన చేస్తున్న నరసింహా ప్రసాద్

చంద్రబాబుతోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రంలో ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ అని టిడిపి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు. గురువారం పంతగాని జన్మదినం సందర్భంగా ఆయన క్యాంపు కార్యాలయం వద్ద టిడిపి తోనే భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ ఒకరోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పంతగాని మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని త్వరలోనే ఈ సైకో పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో టిడిపి నాయకుల పైన, దళితుల పైన, దాడులు అధికంగా జరుగుతున్నాయని ప్రజా వ్యతిరేక విధానాలను నోరెత్తిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని అలాంటి కేసులకు భయపడేది లేదని అన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా నాయకులు బొజ్జసం సునీల్ కుమార్, లాలిసుబ్బరాయుడు, సి.సూరి, కాని చంద్రయ్య, మండపాటి శంకరయ్య, ప్రముఖ గాయకుడు చంద్రయ్య, దినేష్‌చౌదరి, సతీష్‌రాజు, టిడిపి నాయకులు సంఘీభావం తెలిపారు.

బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలి

ప్రజాశక్తి-గాలివీడు

బడి బయట పిల్లలను బడి చేర్పించాలని వారి భవిష్యత్తుకు పాటు పడాలని ఎంఇఒలు నాగరాజు, శ్రీనివాసులు తల్లిదండ్రులకు సూచించారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు 94 మంది బడి బయట ఉండడంతో వారిని బడిలో చేర్పించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఏడు గురు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబయట విద్యార్థులను గాలించే దుకు ముమ్మర చర్యలు చేపట్టినట్టు తెలిపారు.

ఎంపిడిఒకు అభినందనలు

ప్రజాశక్తి-వీరబల్లి

జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న వీరబల్లి ఎంపిడిఒ మల్లేశ్వరిని గురువారం ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి, వివిఆర్‌ఎస్ సురేంద్రరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి ధైర్యంగా భావిస్తూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలు పొందడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మెరుగైన సేవలు అందించి మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.ఎంపిడిఒ మల్లేశ్వరి మాట్లాడుతూ 77 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, కలెక్టర్ గిరీష చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ ఉత్తమ సేవా పురస్కారం తమపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పెద్దివీడు సర్పంచ్ నాగిరెడ్డి, శ్రీరాముల రెడ్డి, వీసీ నాయకులు నాగ భూషణం, సుబ్బరామరాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులు

ప్రజాశక్తి - రామసముద్రం

మండలంలోని కాప్పల్లి గ్రామంలోని గ్రామ సచివాలయం ఉదయం 10:45 నిమిషాలు అయినా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కమ తంపల్లి గ్రామానికి చెందిన వీర భద్ర అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులు ఆధార్ నమోదు కొరకు చంటి బిడ్డతో పడిగాపులు కాశారు. ఇంతలో మొదటిగా 11 గంటలకు అగ్రికల్చర్, డిజిటల్ అసిస్టెంట్ మినహా మిగతా సిబ్బంది నిర్ణిత సమయానికి రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయంపై మండల ఉన్నతాధి కారులకు తెలియడంతో సమయపాలన లేకపోవడానికి గల కారణాలపై తూతూమంత్రంగా ఆరా తీశారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


చిన్నబిడ్డతో సిబ్బంది కోసం ఎదురుచూస్తున్న భార్యభర్తలు

పిహెచ్‌సిలో వ్యాధి నిరోధక టీకాల అధికారి తనిఖీ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

స్థానిక తంబళ్లపల్లి మండలంలోని కోసువారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉషశ్రీ గురువారం తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రికార్డులను పరిశీలించి వైద్య నిరోధక టీకాల రిజిస్టరు, గర్భిణులు, చిన్నపిల్లలు ఆర్‌సిహెచ్, ఎఎన్‌ఎంఎల్, రిజిస్టర్లు ఐడి నెంబర్లు, ఎంఆర్‌ఎంఆర్, పిల్లల రిజిస్టర్లు, మిషన్ ఇంద్రధనస్సు, చిన్నపిల్లల టీకాలు వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఎంఎల్ హెచ్‌పిఎస్‌లు పాల్గొన్నారు.

రేపు మదనపల్లె మండల సమావేశం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఈ నెల 19వ తేదీన మదనపల్లె మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ భానుప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిపి ఎర్రబల్లి రెడ్డెమ్మ అధ్యక్షతన జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అధికారులందరూ తమ శాఖకు సంబంధించిన పూర్తి వివరాలతో సమావేశానికి తప్పక హాజరు కావాలని కోరారు.

మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-పీలేరు

కెవిపల్లి మండలం, గ్యారంపల్లి టిడిపి మాజీ సర్పంచ్ వెంకట రమణారెడ్డి కుటుంబ సభ్యుల్ని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి పరామర్శించారు. ఈనెల 4న వెంకటరమణా రెడ్డి తండ్రి చిఛిలే తిమ్మారెడ్డి మ ృతి చెందిన సమాచారం తెలుసుకున్న నల్లారి తనూజారెడ్డి గురువారం కెవిపల్లి మండలం, గ్యారంపల్లి గ్రామం, శీనప్పగారిపల్లికి వెళ్లి వారి కుటుంబసభ్యుల్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఆమె వెంట పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

చీకటి ఒప్పందాలను అంగీకరించేదిలేదు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

అంధ్రప్రదేశ్ పవర్ జెఎసి నాయకులు ప్రభుత్వంతో చేసుకున్న చీకటి ఒప్పందాలను తాము అంగీకరించబోమని కడప జిల్లా స్ట్రగుల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, సురేష్‌బాబు అన్నారు. చీకటి ఒప్పందంలో భాగంగా బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన కాంట్రాక్ట్ కార్మికుల జీతాల పెరుగుదలకు సంబందించిన జిఒ కాపీలను గురువారం స్థానిక మార్కెట్ యార్డులోని సబ్‌స్టేషన్ ప్రాంగణంలో దగ్ధం చేశారు. ముఖ్యమంత్రి జగన్ తాను ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్రలో చేసిన హామీలను మాత్రమే తాము అడుగుతున్నామన్నారు. కొత్తగా ఏమి అదగడంలేదని తెలిపారు. కార్యక్రమంలో ఓబులేసు, రత్నమాచారి పాల్గొన్నారు.

ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం చేయండి

వేంపల్లె : ప్రాణాపాయస్థితిలో ఉన్న వారిని కాపాడేందుకు యువత రక్తదానం చేయాలని సర్పంచు రాచినేని శ్రీనివాసులు కోరారు. కున్ కా రిస్తా సహకారంతో స్థానిక గాంధీ రోడ్డులోని ఆర్‌ఎంఎస్ వీధిలోని ఎంజె గ్రీన్ టెండర్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు వీలుంటుందని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల గుండె జబ్బులు, కాన్సర్ వచ్చే అవకాశం తక్కువగా ఉంటాయన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : 'కొరముట్ల'

ప్రజాశక్తి-పెనగలూరు

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలం ఓబిలి గ్రామపంచాయతీలో పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు రాకుంటే సమీపంలోని గ్రామ సచివాయాన్ని సంప్రదించాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు సిఎం జగన్ విశేషమైన కృషి చేస్తున్నారన్నారు. నవరత్నాల పథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నారని అన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలకు అతీతంగా, అర్హత ప్రామాణికంగా తీసుకుంటూ సంక్షేమ పథకా లను జగనన్న అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు దళారీ వ్యవస్థలను, అవినీతిని పెంచి పోషించారని, ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు అందాలంటే ముడుపులు చెల్లించుకునే పరిస్థితి ఆనాడు ఉండేదన్నారు. వైసిపి పాలనలో దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూ లించి, ఎక్కడా కూడా అవినీతికి తావు లేకుండా సచివాలయ, వాలంటీరు వ్యవస్థను ఏర్పాటు చేసి పేదలకు సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలోకే జమ చేయిస్తున్నారని తెలిపారు. పజలకు ఏ అవసరం ఉన్నా తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజలకు మంచి చేసే వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్ర మంలో వైస్ ఎంపిపి కొండూరు విజయ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్, తహశీల్దార్ శ్రీధర్‌రావు, ఎంపిడిఒ వరప్రసాద్, ఎస్‌ఐ హేమాద్రి సచివాలయ అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **పీలేరు:** రాష్ట్రంలో అర్హులైన పేదల బతుకుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వెలుగులు నింపు తున్నాయని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం పీలేరు పట్టణంలోని ఎస్వీడీలక్స్ రోడ్, చెన్నారెడ్డి కాలనీలోని పలు వీధుల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానిక వైసిపి నాయకులుతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి లబ్ధి దారులను పలకరిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలకు అండగా నిలిచే ప్రభుత్వమని అన్నారు. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికీ లక్ష రూపా యలకు పైగా లబ్ధి చేకూరు తోందని అన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి ఏటి రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్‌బాషా, వైస్ ఎంపిపి హరిత వెంకటరమణ, మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి, జీవి రాకేష్ రెడ్డి, కంభం భాస్కర్ రెడ్డి, వైఎస్‌ఆర్సిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు మహిత ఆనంద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ నాగరాజమ్మ, వైసిపి రాష్ట్ర కార్యదర్శి హుమయూన్, వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు సుంకర చక్రధర్, తహశీల్దార్ ధనుంజయులు, ఎంపిడిఒ మురళీమోహన్‌రెడ్డి, ఎంఇఒ లోకేశ్వర్ రెడ్డి, పలు శాఖల అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


రైల్వేకోడూరు : శ్రీనివాసులును సత్కరిస్తున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

మురుగునీటితో అవస్థలు పడుతున్న విద్యార్థులు


పాఠశాల ఎదురుగా రోడ్డుపై నిలిచిన మురుగునీరు

ప్రజాశక్తి-గాలివీడు

పంచాయతీ పరిధిలోని సలాది ఎస్‌సి కాలనీలో మెయిన్ స్కూల్ ఎదురుగా చిలకలూరిపేట నుంచి మురికి కాలువ నీరు పాఠశాల వద్దకు చేరి ఆగిపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో ఈగలు, దోమలు వాలి పిల్లలు అనారోగ్యానికి, అసౌకర్యాన్ని గురువుతున్నారని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. చిన్నపాటి వర్షం పడినా ఈరోడ్డుపై మురుకినీరు చేరి నిలిచిపోయి ఉంటుందని చెబుతున్నారు. దోమల ప్రబలి మలేరియా, డెంగీ, వంటి విషజ్వరాలు ప్రబలే అవకాశముందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకువచ్చే టప్పుడు వెళ్లేటప్పుడు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పంచాయితీ అధికారులు స్పందించి రోడ్డు మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నల్లతిమ్మాయపల్లె జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ, ఇటీవల జరిగిన బదిలీలు, పదోన్నతులలో ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులను గురువారం ఉదయం ప్రధానోపాధ్యాయులు రమణమ్మ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. గతంలో ప్రాథమికపాఠశాలగా ఉన్న నల్లతిమ్మాయపల్లె పాఠశాలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా ఉన్నతీకరించుటకు అవసరమైన విద్యార్థుల నమోదుకు, విద్యా ప్రమాణాలు పెంచుటకు ఇతోధికంగా కృషిచేసిన పూర్వ ఉపాధ్యాయుల కృషిని పలువురు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ఉన్నతికి కృషిచేసిన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, మల్లేశ్వరి, పుష్పలత, అల్లం అశోక్ కుమార్, సాములు నాయక్, చంద్ర కుమార్, చౌడమ్మ, ప్రశాంతిలను ప్రస్తుత ఉపాధ్యాయులు, విద్యార్థులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు అంగడి చెంగయ్య, ఉపాధ్యాయులు షఫీవుల్లా, లక్ష్మీకాంతమ్మ, శిబవుతుల్లా,సరిత, భరత్ కుమార్, చంద్రశేఖర్, రషీద్ ఖాన్, వెంకటేష్, నిత్యపూజయ్య పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయులు

పల్లెబాటను విజయవంతం చేయండి


తంబళ్లపల్లి : మాట్లాడుతున్న అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ఈనెల 21 నుంచి జరగబోయే పల్లెబాట కార్యక్రమాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు సమిష్టిగా విజయవంతం చేయాలని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి కోరారు. గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 21వ తేదీ ఉదయం ఏడు గంటలకు బాల్ రెడ్డి గారి పల్లి పంచాయతీ ,దయ్యాలవారి పల్లెలు నుంచి ఈ పల్లె బాట కార్యక్రమం ప్రారంభించాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఆ స్థానిక ప్రజా ప్రతినిధులు సచివాలయ ఉద్యోగులు గ్రామ వాలంటీర్లు, గృహ సారథులతో కలిసి ప్రతి పల్లెలో పర్యటించాలన్నారు. ప్రభుత్వం ఆయా శాఖల ద్వారా పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ,జరుగు తున్న అభివృద్ధి పనులు ,చేపట్టబోయే పనులు సంక్షేమ పథకాలు, ప్రజలకు చేకూరిన లబ్ధి తదితర విషయాలన్నింటిపై ప్రజలకు వివరించా లన్నారు. అర్హులు అయ్యుండి ఇంకా సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే వెంటనే వారి పూర్తి సమాచారం సేకరించి వారికి కూడా సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజల నుండి వచ్చే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకో వాలన్నారు. క్లిష్టమైన సమస్యలు ఉంటే వాటిని సంబంధిత ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. ఈ పల్లెబాట కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరు నిర్లక్ష్యం చేయకూడదు అన్నారు. సమావేశంలో ఎంపిడిఒ సురేంద్రనాథ్, మస్తాన్, అధికారులు, సచివాలయ ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట** : ఈ నెల 21 నుంచి సెప్టెంబర్ 12వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శంకరయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సూచనల మేరకు అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టా త్మకంగా నిర్వహిసున్నామన్నారు. ముఖ్యంగా మండలంలోని 16 శాఖలవారు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలు, అవి ఏమేరకు పరిష్కారమయ్యాయో ఆరా తీయడం జరుగుతుందన్నారు. పల్లెబాట కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి, జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు హాజరు కావాలని సూచించారు.

పెద్దజొన్నవరంలో సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి - దువ్వూరు

మండలంలోని పెద్ద జొన్నవరం గ్రామంలో గురువారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పుడున్న సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత లబ్ధిదారులు ఎక్కడికి పోకుండా కేవలం వారి ఇంటి వద్దనే వాలంటరీ వ్యవస్థతో ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలు అంది స్తున్నామన్నారు. గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు.వైసిపి సమన్వయ కార్యకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, ఎంపిపి జయచంద్రారెడ్డి, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వే పూర్తయిన గ్రామాల్లో రాళ్లు ఏర్పాటు

ప్రజాశక్తి - చాపాడు

మండలంలో 2వ విడత కింద 10 రెవెన్యూ గ్రామాల్లో జగనన్న భూ రక్ష పథకం ద్వారా సర్వే నిర్వహించి పూర్తయిన గ్రామాల్లో రాళ్ళు ఏర్పాటు చేస్తున్నట్లు సర్వేయర్ స్నేహలత తెలిపారు. మొదటి విడతలో వెంగన్నగారిపల్లెలో పథకాన్ని అమలుచేసి రైతులకు పత్రాలను కూడా ఇచ్చామన్నారు. ప్రస్తుతం చిన్నగురువులూరు, పెద్ద గురువలూరు, అల్లాడుపల్లె, వెదురూరు, అనంతపురం, తుమ్మలపాడు, చాపాడు, బద్రిపల్లె, కుచ్చుపాప, బూడిదపాడు రెవిన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేసి హద్దుల వద్ద రాళ్ళు ఏర్పాటు చేయడం ప్రారంభించామన్నారు. సర్వేలో భాగంగా రైతుల నుండి ఆధార్, ఫోన్ నెంబర్, ఖాతా నెంబర్‌కు సంబంధించి తమ సిబ్బంది సమాచారాన్ని సేకరించారని తెలిపారు. ఆన్‌లైన్‌లో లేని రైతులకు ప్రత్యేక దరఖాస్తులు అందజేస్తున్నామన్నారు. ఆధారాలు చూపిస్తే వారి పేరు ఆన్‌లైన్‌లో నమోదు చేయించే అవకాశం ఉంటుందన్నారు. పంట పొలాల్లో జిపిఎస్ రోడర్ ద్వారా హద్దులను గుర్తించి క్యూజి ఐ ఎస్ సాఫ్ట్‌వేర్‌కు అప్డేట్ చేయిస్తున్నామన్నారు. రాళ్ళ ఏర్పాటు చేసే చర్యలు ముమ్మరం చేశామన్నారు. వెంగన్నగారి పల్లెలో 146 మంది రైతుల ఖాతాలకు సంబంధించి 50 సర్వే నెంబర్లను పూర్తి చేసి 300 ఎల్‌పిఎం ఖాతాలు అందించామన్నారు. కార్యక్రమంలో సచివాలయ సర్వేలు, ఇతర మండలాల సిబ్బంది పాల్గొంటున్నారని, త్వరగా సర్వే పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

పైడిపాలెంలో లోకాయుక్త జస్టిస్ లక్ష్మణ్‌రెడ్డి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని పైడిపాలెం గ్రామానికి గురువారం రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ లక్ష్మణ్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన స్వగ్రామమైన పైడిపాలెంకు రావడంతో తహశీల్దార్ మహబూబ్ బాషా పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. శుక్రవారం గ్రామంలోని నాగులకట్ట వద్ద జరిగే పూజా కార్యక్రమానికి హాజరుకానున్నారు.స్థానికులతో పలు అంశాలపై చర్చించారు.

రాగిజావా పంపిణీ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణ పరిసరాల్లోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సర్దార్ భేగ్ ఆధ్వర్యంలో విద్యార్థుల బృందం గురువారం ప్రాంతీయ వైద్యశాల్లో రోగులకు రాగిజావా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోషియేట్ డీన్ డాక్టర్ సర్దార్‌భేగ్ మాట్లాడుతూ చిరుధాన్యాలపైన అవగాహన కల్పిస్తూ, వాటిని ప్రజలకు అలవాటు చేయడం కోసమే మా ఈ ప్రయత్నమన్నారు. ప్రస్తుత కాలంలో అనేక రోగాలకు ఈ చిరుధాన్యాలు క్రమంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్, టీచింగ్ అసోసియేట్ దశరథ రామిరెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఎంవిఐ వెంకట ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపల్ శ్రీనివాసులు అధ్యక్షతన విద్యార్థి ప్రేరణ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత చర్యలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా ఎంవిఐ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సుధీర, పిఆర్‌ఒ డాక్టర్ సి.బాల నారాయణ, సిప్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.విజయలక్ష్మి, అధ్యాపకులు రెడ్డెమ్మ, హేమలత, వాణి, ప్రవల్లిక, గంగిరెడ్డి, విద్యార్థినులు పాల్గొన్నారు.



కలుపు, చీడపీడల నివారణ పై రైతులకు అవగాహన కల్పిస్తున్న కెవికె సిబ్బంది

కలుపు నివారణపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కలికిరి

మండలంలోని చీకటిపల్లిలో కృషివిజ్ఞాన కేంద్రం, జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో కలుపు, చీడ పీడల నివారణకు రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా రైతులు పొటాష్ వాడడం లేదని తెలిసి వరిలో అంకుర దశలో 25 కిలోల యూరియా, 15కిలోల పొటాష్ వాడాలని సూచించారు. పొటాష్ వాడడం ద్వారా పురుగులు, తెగుళ్ళకు తట్టుకునే శక్తి వస్తుందని తెలిపారు. తర్వాత తాలు గింజలు ఎక్కువగా రావని సూచించారు. వరి పంటలో ఆకునల్లి ఆశించడం గమనించి ఆకునల్లి నివారణకు ప్రోఫినోపాస్ రెండు మిల్లీలీటరు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకొని నివారించవచ్చునని తెలిపారు. వేరుశెనగ పొలంలో కాండం కుళ్ళు తెగులు గమనించి నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీలీటర్ లీటర్ నీటికి హెక్సాకొనజోల్ రెండు మిల్లీలీటర్ల లీటరు నీటికి కలపాలని తెలిపారు. మూడు రోజుల తర్వాత ఫార్ములా-6 , పొటాషియం నైట్రేట్ ఒక కిలో రెండు వందల లీటర్ల నీటిలో కలిపి ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు. రైతులకు వయ్యారిభామ కలుపు నిర్మూలన ప్రాముఖ్యత వివారించారు. కెవికెలో కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎంవి శ్రీకాంత్, కెవికె శాస్త్రవేత్తలు, ఎఒ మమతారెడ్డి, విఎఎ, రైతులు పాల్గొన్నారు.


పశు సంచార వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

పశుసంచార ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోండి

- ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని పాడి రైతులు పశువుల పెంపకం పట్ల జాగ్రత్తలు వహిస్తూ డాక్టర్ వైఎస్ఆర్ పశు సంచార ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండలాధ్యక్షుడు గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎడిపిఒ కార్యాలయంలో ఎంపిడిఒ మల్లేశ్వరితో కలసి డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవా వాహనాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు జగనన్న అన్నివిధాలుగా సేవ చేస్తున్నారని, ఆవులు, ఎద్దులు, గెదెలు, గొర్రెలు, మేకలకు ఆరోగ్య క్షీణిస్తే 1962 నంబరుకు సమాచారమిస్తే రైతు ఇంటి వద్దకే వచ్చి పశువులకు వైద్య సేవలు అందిస్తారని చెప్పారు. అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని మండల ప్రజలకు రైతులకు తెలిపారు.

జాతీయ నులిపురుగుల నివారణ సంపూర్ణం

ప్రజాశక్తి-కలకడ

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సంపూర్ణంగా నిర్వహించడం జరిగిందని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం ఎం.వి కిషోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కలకడ, ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జాతీయ నులిపురుగుల కార్యక్రమంలో స్కూల్లో, అంగన్వాడీ కేంద్రంలో మాఫ్ ఆఫ్ డే నిర్వహించారు. ఎర్రయ్యగారిపల్లి ఉన్నత పాఠశాల నందు 166 మంది పిల్లలు డివర్మింగ్ అల్బెండజోల్ మాత్రలు సంపూర్ణంగా మింగినట్లు ప్రధానో పాధ్యాయులును అడిగి తెలుసుకున్నారు. గుర్రంకొండ రోడ్డు యూపీ స్కూల్ ఉన్నత పాఠశాల నందు 36 మంది పిల్లలను ప్రధానోపాధ్యాయులుని అడిగి తెలుసుకున్నారు. ముదియంవారిపల్లి ప్రాథమిక పాఠశాల, పాపిరెడ్డిగారి పల్లి ఉర్దూ స్కూల్, ఎగుపాలెం, దిగువపాలెం ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జి.జయరామయ్య హెల్త్ ఎడ్యుకేషన్ రాజమ్మ, ఆరోగ్య కార్యకర్తలు వాణి, భాగ్యమ్మ, అంజనమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అవగాహన కోసమే 'పొలంబడి' : జెడి

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : పంటలపై సరైన అవగాహన కల్పించడమే పొలంబడి కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని జిల్లా వ్యవసాయ అధికారి ఎ.నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక రూరల్ పరిధిలోని కల్లూరు గ్రామంలోని నరేందర్‌రెడ్డి పొలంలో గురువారం పొలంబడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంటలపై సరైన అవగాహన కల్పించి చిన్నచిన్న సాంకేతిక మార్పులు చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. నాణ్యమైన ఉత్పత్తులు పండించేలా చేయడమే పొలంబడి మొక్క ఉద్దేశమన్నారు. ప్రతి రైతు పాల్గొని పొలంబడి ద్వారా ఖర్చులు తగ్గించి, రైతును స్వయంగా నిర్ణయం తీసుకునే శాస్త్రవేత్తగా తయారు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచు నరేంద్రరెడ్డి, ఎడిఎ సురేష్, ఎఒ శివశంకర్‌రెడ్డి, వ్యవసాయ శిక్షణ కేంద్రం నుండి ఎఒ శివ శైలజ, పద్మజ, ఎడిఎ రమణారెడ్డి, విఎఎ పవన్ పాల్గొన్నారు. **చక్రాయపేట :** సరైన సమయంలో పురుగు మందులు వాడాలని మండల వ్యవసాయాధికారి నవంత్‌బాబు సూచించారు. మండలంలోని కె.రాజుపల్లె గ్రామంలో ఎఒ నవంత్ బాబు గురువారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపిఇఒ ప్రసాద్ రైతులు పాల్గొన్నారు

పాఠశాలను నిర్వహిస్తాం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రాజారెడ్డి ఆశయాలకు అనుగుణంగా పాఠశాలను నిర్వహిస్తామని, ప్రభుత్వ నిబంధన మేరకు నడుచుకుంటామని ఆర్‌డిఒ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక పూజ ఇంటర్నేషనల్ స్కూల్లో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ఇక్కడ చదివే 500 మంది పిల్లలకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కలెక్టర్ విజయ్‌రామరాజు, జిల్లా అధికారులతో ఒక కమిటీని వేసి రాజా ఫౌండేషన్‌లో ఉండే శరణార్థులను, స్కూల్లో ఉండే విద్యార్థులకు, ఉపాధ్యాయులు భవిష్యత్తుకు ఇబ్బంది లేకుండా చూస్తారన్నారు. ట్రస్ట్ బోర్డు మెంబర్స్‌పైగానీ, ట్రస్ట్ కార్యకలాపాల్లో గానీ వేరే వ్యక్తులు జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ ట్రస్ట్ జిల్లా అధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. గతంలో రాజారెడ్డి ఏ విధంగా స్కూల్ నిర్వహించారో అలాగే స్కూలు జరుగు తుందన్నారు. తల్లిదండ్రులు భయపడాల్సిన పనిలేదని వారికి భరోసా ఇచ్చారు.

క్రైం కార్నర్

పది మంది పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి- బి.కొత్తకోట

గుట్టుచప్పుడు కాకుండా జూదమాడుతున్న పది మంది పేకాట రాయుళ్లను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఎస్‌ఐ రామ్మో హన్ తెలిపిన వివరాల మేరుకు..పెద్దఎత్తున పేకాట ఆడుతున్నట్లు అందిన ముందస్తు సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహిం చమన్నారు.ఈ నేపథ్యంలో పిటిఎం రోడ్డు, పెద్దమ్మగుడి సమీపంలో పదిమంది వ్యక్తులు జూదమాడుతుండగా వారిని అదుపులోకి తీసుకు న్నామన్నారు. వారి వద్ద నుంచి రూ.24,150 నగదు స్వాధీనం చేసుకొని, నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. ఈ దాడిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.